



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 23 ఫిబ్రవరి 2026


### అసైన్డ్ భూముల అమ్మకానికి కసరత్తు

# రైతుల్లో ఆందోళన

**పరిశ్రమల పేరిట వందల ఎకరాల విక్రయ యోచన**

**మాకు న్యాయం ముందు అమ్మకాలు తరువాత**



**కొండాపూర్, మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో అసైన్డ్ భూముల అమ్మకానికి ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయన్న సమాచారం బయటకు రావడంతో లబ్ధిదారులైన రైతుల్లో ఆందోళన నెలకొంది. మునిదేవునిపల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెం.92లో సుమారు 293 ఎకరాలు, మహ్మదాపూర్ శివారులో సర్వే నెం.22లో 321 ఎకరాలు, మల్కాపూర్ శివారులో సర్వే నెం.481లో సుమారు 203 ఎకరాల్లో భాగాన్ని టీజీఐఐసీ ద్వారా విక్రయానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

పరిశ్రమల పేరిట విక్రయం?

పరిశ్రమల స్థాపన ద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచడం, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఈ భూములను వినియోగించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మునిదేవునిపల్లి

మిగతా 2 లో..

### జిన్నారం శ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

8 లో..

### శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకూల చంద్ర బోధనలు ఆచరణీయం

### ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు, ప్రజలు

# సద్వినియోగం చేసుకోవాలి.




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.ఆదివారం కలెక్టర్ వెల్దుర్తి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు రిజిస్టర్లు పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేయించుకునేలా గర్భిణులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. బీపి షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రతి నెలా ఉచితంగా మందులను పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని వారికి తెలియజేయాలన్నారు వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలకు మెరుగైన వైద్యం

మిగతా 2 లో..

### ఎమ్మెల్యే కుమారుని వివాహ వేడుకకు

## హాజరైన సీఎం రేవంత్ రెడ్డి




**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుమారుడు అనురాగ్ రెడ్డి వివాహం వట్టినాగులపల్లి లోని హై వాన్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొన్నం

మిగతా 2 లో..

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట మేజర్ న్యూస్:**



2 లో..

## ఘనంగా వరల్డ్ థింకింగ్ డే“

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

వరల్డ్ థింకింగ్ డే సందర్భంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా మెదక్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇప్ప రాజేందర్, ఒదితీ లు తలారి నాగరాజు,బట్టి జోత్స్నా గారి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించరు.స్కౌట్స్ అండ్ గైడ్స్ వలన విద్యార్థులలో వ్యక్తిగత క్రమశిక్షణ,దేశభక్తి,సేవాభావం నాయకత్వ లక్షణాలు పెంపొందునని తెలియజేశారు.ప్రతి పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్



మిగతా 2 లో..

## అసైన్డ్ భూముల అమ్మకానికి కసరత్తు

# రైతుల్లో ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

శివారులో టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించినట్లు సమాచారం. అయితే అసైన్డ్ భూముల స్వభావం, వాటి కేటాయింపు నిబంధనలు, లబ్ధిదారుల హక్కులపై స్పష్టత లేకుండానే ముందడుగు వేయడంపై ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి

2012 భూముల సేకరణడ హామీలు ఎక్కడ?

తోగర్‌పల్లి శివారులోని సర్వే నెం.418లో 43 ఎకరాల 15 గుంటల భూమిని 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సంగారెడ్డి పట్టణంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాల కోసం సేకరించింది. అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ ప్రక్రియను పూర్తి చేయకపోవడంతో సంవత్సరాల పాటు ఆ భూమి వినియోగం నిలిచిపోయింది. చివర్లో ఎఫ్‌సీఐ గోదాములు, స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు వచ్చినా అమలు కాలేదు.

2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రతిపాదనలు రద్దు చేసి, అదే భూమిని టీజీఐఐసీ ద్వారా ప్రైవేట్ పరిశ్రమకు విక్రయించినట్లు సమాచారం. ప్రస్తుతం పరిశ్రమ పనులు కొనసాగుతున్నప్పటికీ, 2012లో భూములు ఇచ్చిన రైతులకు ఇళ్ల స్థలాలు ఇప్పటికీ కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**"పరిశ్రమలకు వేగండ రైతులకు ఆలస్యం ఎందుకు?"**

భూములు అప్పగించిన కుటుంబాలకు ముందుగా హామీలు నెరవేర్చాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. "పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు త్వరగా ఇస్తున్న ప్రభుత్వం, భూములు ఇచ్చిన రైతుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదు?" అని ప్రశ్నిస్తున్నారు.

**అసైన్డ్ రైతుల డిమాండ్లు**

ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ఎకరాకు నష్ట పరిహారం ఇవ్వాలి. ప్రతి కుటుంబానికి కనీసం 600 గజాల ఇంటి స్థలం కేటాయించాలి. పరిశ్రమలు ఏర్పాటు చేస్తే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి. ఇందిరమ్మ కాలంలో జీవనోపాధి కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు తిరిగి స్వాధీనం చేసుకోవడం అన్యాయమని రైతులు వాపోతున్నారు.

**ప్రభుత్వం స్పందిస్తుందా?**

మునిదేవునిపల్లి, మహ్మదాపూర్, తోగర్‌పల్లి శివార్లలోని అసైన్డ్ భూముల అమ్మకాలపై పూర్తి వివరాలు వెల్లడించాలని రైతులు కోరుతున్నారు. భూములు వినియోగించే ముందు పూర్వ లబ్ధిదారులకు న్యాయం చేయాలని, అవసరమైతేనే తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు, ప్రజలు

# సద్వినియోగం చేసుకోవాలి.



అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని వారికి తెలియ జేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. ఈ కార్య్ర కమంలో సంబం ధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే కుమారుని వివాహ వేడుకకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ వాకిటి శ్రీహరి ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ తదితర ఎంపీలు ఎమ్మెల్యేలు నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు నారాయణఖేడ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

(మొదటి పేజీ తరువాయి..)



పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ మాత ఆలయం ఆదివారం నాడు భక్తులతో కిటకిటలాడింది. జాతర అనంతరం మొదటి ఆదివారం కావడంతో వివిధ నుండి వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. భక్తులు మంజీరా నది పాయల్లో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో అమ్మవారి దర్శనానికి కొంత సమయం పట్టింది. కొంత మంది భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి తలనీలాలుబోనాలు సమర్పించి వివిధ రూపాలలో తమ మొక్కులు చెల్లించుకున్నారు. డోలు వాయిద్యాలతో డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. కోరికలు తీర్చే తల్లిగా భావించి చల్లగా చూడు దుర్గమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు ఆదివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ కార్యనిర్వహణ అధికారి వీరేశం ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, రవి కుమార్, ప్రతాపరెడ్డి మధుసూదన్ రెడ్డి, బ్రహ్మచారి తదితరులు ఏర్పాట్లు చేశారు పాపన్నపేట పోలీసులు బందోబస్తు నిర్వహించినారు

## ఘనంగా వరల్డ్ థింకింగ్ డే"

(మొదటి పేజీ తరువాయి..)

శిక్షణ శిబిరాలు ప్రారంభించాలని,తరగతులు యధావిధిగా జరిగే విధంగా చూడాలని డిస్ట్రిక్ట్ సెక్రటరీ గారు తెలియజేశారు. అదేవిధంగా డిస్టిక్ రేంజర్స్ కమిషనర్ సృజన గారు వరల్డ్ థింకింగ్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులు నమ్మకమైన వారిగా, నిజాయితీపరులుగా ఇతర విద్యార్థులకు సోదరులుగా మరియు జంతు,ప్రకృతి ప్రేమికులుగా, ధైర్యవంతులుగా, ప్రభుత్వ ఆస్తులకు కాపలాదారులుగా, దైనందిత జీవితంలో పొదుపరిగా మరియు "స్కౌట్ ఆలోచన,మాట మరియు చేతలలో పవిత్రమైనవాడు."ఉంటారని జిల్లా జనరల్ సెక్రెటరీ ఇప్ప రాజేందర్ గారు తెలియజేసారు.



## బంగారం,డబ్బు కోసం భార్యను హత్య చేసిన భర్త



చేగుంట :మేజర్ న్యూస్:

భార్యను హత్య చేసి పుస్తెలతాడు, డబ్బు తీసుకొని భర్త పారిపోయిన సంఘటన ఆదివారం మండల కేంద్రమైన చేగుంటలో జరిగింది. చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చేగుంట గ్రామానికి చెందిన ఉప్పరి వరలక్ష్మి తన భర్త త్రిమూర్తులు తో కలిసి గ్రామంలోని వెంకటేశ్వర దేవాలయం సమీపంలో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తుంది. వరలక్ష్మికి 2017 సంవత్సరంలో నెల్లూరు జిల్లాకు చెందిన త్రిమూర్తులతో వివాహం జరిగింది. అప్పటినుండి ఇల్లరికంగా వచ్చి ఆమెతో కలిసి ఉంటున్నాడు. ఇటీవల తాకట్టులో ఉన్న పుస్తెలతాడును వరలక్ష్మి విడిపించుకొచ్చింది. మరి కొంత డబ్బు బీరువాలో దాచింది. త్రిమూర్తులు పుస్తెలతాడు ఇవ్వాలని వరలక్ష్మితో గొడవ పెట్టుకున్నాడు. వరలక్ష్మి తన మాట వినడం లేదని తలచిన త్రిమూర్తులు శనివారం రాత్రి బయటకు వెళ్లిపోయాడు. భార్యను హతమారిస్తే కానీ తనకు బంగారము డబ్బు చేతికి రాదని తలచి, అర్ధరాత్రి దాటాక ఇంటికి వచ్చిన త్రిమూర్తులు నిద్రలో ఉన్న వరలక్ష్మి నీ పారతో తలపై కొట్టి హత్య చేశాడు. పుస్తెలతాడు, బీరువాలో ఉన్న డబ్బును, సెల్ ఫోను తీసుకొని వెళ్ళిపోతూ తన కుమారుడిని సైతం బెదిరించి పారిపోయాడు. ఉదయం మృతురాలి కుమారుడు బయటకు వచ్చి అందరికీ తెల్పడంతో పోలీసులకు సమాచారం అందించారు. మృతురాలి అక్క ఉప్పరి సంతోషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చైతన్య రెడ్డి తెలిపారు.

# మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రముఖుల పూజలు



**మునిపల్లి మేజర్ న్యూస్ :**
మండలంలోని కంకోల్ – మొగ్దుంపల్లి గ్రామ శివారులో గుట్టపై నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ప్రతిష్టాత్మ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జహీరాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నాయకుడు బీబీపాటిల్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయి కుమార్, మాజీ ఎంపీపీ శైలజ శివశంకర్ తదితరులు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు ఆలయ అర్చకులు, నాయకులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశి కుమార్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్ , గ్రామ సర్పంచ్ సరళ దయానంద్, ఉప సర్పంచ్ శేఖర్ , మండల నాయకులు పరశురాం గౌడ్, తాటిపల్లి మల్లేశం, మౌలానా , కుత్బుద్దీన్ ఆనంద్, మాజీ సర్పంచులు బోయిని అశోక్, ఎడ్ల శంకర్, విజయ భాస్కర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జంషీద్ పటేల్ , లింగంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు అఫ్సర్ , బొడిశెట్టిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు ముదిరాజ్ , , ఇబ్రహీంపూర్ శేఖర్ ,హెడ్లాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు సుల్తాన్, చిన్న, అక్బర్, ప్రశాంత్, గోరేమియా రాజు, సోషల్ మీడియా నాయకులు అఫ్సర్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో చిన్న చేల్మేడ గ్రామ మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మునిపల్లి మండల పరిధిలోని చిన్న చేల్మేడ గ్రామ సర్పంచ్ విజయ భాస్కర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో కేక్ చేసిన అనంతరం శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైతర సాయికుమార్, మండల మైనార్టీ అధ్యక్షుడు మౌలానా, యూత్ అధ్యక్షుడు ఆనంద్, కుడ్బొడ్డిన్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పులిమామిడి మమత రాజు దంపతులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేట పట్టణంలోని తుల్ జ్జాసింఘ్ భాగ్ ప్రాంగణంలో ఉన్నటువంటి అతిపురాతణమైన మల్లిఖార్జునస్వామి కళ్యాణ మహోత్సవం (1983-84)ఎస్ఎస్సి బ్యాచ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల మిత్రబృందం వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథులుగా హాజరై శివ పార్వతుల కళ్యాణ వేడుకల్లో పాల్గొని శివ పార్వతులను దర్శించుకున్నారు. తదుపరి అర్చకుల మంత్రో చారణతో పులిమామిడి మమత రాజు దంపతులకు పూర్వ విద్యార్థుల బృందం వారందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి ఆలయం తరపున మేమెంటోను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాలనివాసులు స్వరూప, మాధవి, శశికళ ఆలయ కమిటీ సభ్యులు గంటశివన్న ఈశ్వరమ్మ, కనిగిరి శంకర్ అనురాధ, యాదగిరి రాధ, మాణిక్ ప్రభు మీనా, రమేష్ అపర్ణ, చిన్నపటేల్, పృథ్వీరాజ్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రాము, ఆంజనేయులు, అఖిల్, సోమ శంకర్ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని కంది మండలం లోని కాశీపూర్ గ్రామంలో సర్పంచ్ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కు TGIIC చైర్మన్ నిర్మలజగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస దీక్షల శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణకు, దానధర్మాలకు మరియు స్నేహానికి ప్రతీక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, నాయకులు కూన సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్.. అలైవ్.. కార్యక్రమంపై ఆటో డ్రైవర్లకు అవగాహన

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం హద్నూర్ ఎస్ఐ సుజిత్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మండలంలోని గంగ్వార్ చౌరస్తా లో రోడ్డు ప్రమాదాల నివారణపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హద్నూర్ ఎస్ఐ సుజిత్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. అధిక వేగం, తప్పు దారుల్లో వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం అన్ని రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తామని ఆటో యూనియన్ సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎస్ఐ తెలిపారు

# పేకాట రాయళ్ల అరెస్టు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

గుట్టు చప్పుడు ఓ ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్న ఐదు మంది పేకాట రాయళ్లను హద్నూర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రాజోల గ్రామ పరిధిలో ఓ ప్రభుత్వ అటవీ భూమిలో గల ఖాళీ స్థలంలో లో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం నాడు హద్నూర్ ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని దాడి చేసి పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న ఐదుగురిని పంచుల సమక్షంలో 52 పేకాట ముక్కలు, రూ.2100 నగదు, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుజిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట ఆడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పేకాట ఆడుతున్నట్లు తమకు సమాచారం అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ముఖ్యంగా పేకాటఆడి కుటుంబాలను నాశనం చేసుకోద్దని సూచించారు.

# పెద్ద శంకరంపేట లో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అదుపులోకి తీసుకున్న మెదక్ జిల్లా పోలీసులు...

- రాజాసింగ్ విడుదల చేయాలని పేటలో బిజెపి హిందూ సంఘాల నాయకుల నిరసన..
- మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఎమ్మెల్యే రాజాసింగ్ ను హైదరాబాద్ కు తరలించిన పోలీసులు



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : బాన్సువాడ లో జరుగుతున్న నిరసన కార్యక్రమానికి మద్దతుగా హైదరాబాదు నుండి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వెళ్తున్నారని సమాచారం అందడంతో మెదక్ జిల్లా డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పెద్ద శంకరంపేట పట్టణ సమీపంలోని కింగ్స్ 9 రెస్టారెంట్ వద్ద ఆదివారం పోలీసులు రాజాసింగ్ అరెస్టు చేసి పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్కు తరలించారు. దాదాపు ఉదయం 10:30 నిమిషాలకు గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ కు తరలించారని విషయం తెలవడంతో పెద్ద శంకరాపేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. హిందూ సంఘాల ఆధ్వర్యంలో పేట పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి రాజా సింగ్ విడుదల చేయాలని ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పెద్ద శంకరంపేట ప్రధాన రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై హైదరాబాదు నుండి పిట్లం బిచ్కుంద వైపు వెళ్తున్న బస్సు ఆగి ఉండడంతో ఆందోళన చేస్తున్నవారు పిట్లం బిచ్కుంద బస్సు అద్దంపై చేతితో గుద్దడంతో బస్సు అద్దాలపై కొంచెం పగులు ఏర్పడ్డాయి. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ను పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ నుండి పోలీసులు హైదరాబాద్ కు తరలిస్తుండగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ తాను నిర్మల్ జిల్లాలోని ఓ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణకు వెళ్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేసి పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ కు తరలించారని వివరించారు. ఈ సందర్భంగా మిమ్మల్ని అందరిని కలిసి నందుకు కార్యకర్తలు అందరికీ కరచాలనం చేస్తూ అందరిని కలవడం సంతోషం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి పెద్ద శంకరంపేట అల్లాదుర్గం రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి శంకర్ పోచయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# వధువు వివాహానికి పుస్తె మట్టెలను అందజేసిన మెదక్ పీపీ..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన ఆకుల రాజ్యం కుమార్తె అంజలి వివాహానికి మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెదక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తాడెం వెంకటేష్,వధువు వివాహానికి ఆదివారం పుస్తె మట్టెలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, దుబ్బరాజు, ఆకుల లక్ష్మీనారాయణ, ఎల్లం, మున్నూరు కాపు కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం పోచమ్మల కులానికి చెందిన గంగారపు రాములు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది.వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కొమ్మట బాబు,లక్ష్మా గౌడ్, నసీరుద్దీన్,మహేందర్ రెడ్డి, మారుతి,దేశెట్టి లింగం,రాజు, పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ

- మార్చి 02 తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా ప్రజావాణి
- ఈ నెల 23వ తేదీ నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం
- ఆర్డీవో కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహణ
- జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని ఆర్డీవో కార్యాలయాలతో పాటు తాసిల్దార్ కార్యాలయంలో యధావిధిగా కొనసాగుతుందని ఈ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డేస్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన జరుగుతుందని , మార్చి 02 వ తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు ఆర్డీవో, మండల స్థాయిలో అందజేయవచ్చని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రేగోడు మేజర్ న్యూస్: రేగోడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.38 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయుడు నామ్దేవును ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.తన దగ్గర చదువుకున్న విద్యార్థులు అందరూ ఉన్నత స్థానాల్లో నిలవడంతో వారిని అభినందించారు. కార్యక్రమంలో అశోక్ కుమార్ గుప్తా, లక్ష్మణ్ రావు, శంకర్ యాదవ్, పండరి, దత్తు కులకర్ణి, నర్సింలు, అన్నపూర్ణ,లీలారాణి,లలిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం శుభవార్త..

మెదక్ మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని గ్రామాలకు తక్కువ ధరకే ఇంటర్నెట్ కనెక్షన్ అందించే కార్యక్రమానికి ముందుడుగు వేసింది. టీ ఫైబర్ నెట్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. త్వరలోనే ఈ సదుపాయం అందుబాటులోకి రానుందని తెలుస్తోంది.ఇప్పటి టెక్నాలజీ యుగంలో ప్రతీఒక్కరూ చేతుల్లో స్మార్ట్ ఫోన్ అనేది వాడుతున్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్నవారందరూ తప్పనిసరిగా డేటా వాడుతూ ఉంటారు. ఇక వ్యాపారం లేదా ఉద్యోగ పనుల కోసమైతే హైస్పీడ్ ఇంటర్నెట్ అనేది అవసరం. ప్రస్తుతం ప్రైవేట్ సంస్థలు నెలకు రూ.600 నుంచి ఇంటర్నెట్ కనెక్షన్ కోసం వసూలు చేస్తున్నాయి. అయితే సామాన్యులకు తక్కువ ధరకే హైస్పీడ్ ఇంటర్నెట్ కనెక్షన్ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో తక్కువ ధరకే ఇంటర్నెట్ సౌకర్యం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కనీసం 25 ఎంబీపీఎస్ వేగంతో హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం గ్రామీణులకు కల్పించేందుకు సిద్దమవుతోంది. ఈ మేరకు అధికారులు ఇప్పటికే చర్యలు ప్రారంభించగా.. త్వరలోనే ఈ సదుపాయం గ్రామాల్లో నివసించే వారికి అందుబాటులోకి రానుంది.

## నిజాంపేట్ మండల కేంద్రంలో ప్రజావాణి కి హాజరు కానున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల కేంద్రంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో సోమ వారం జరగనున్న ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరుకానున్నారు. నేరుగా ప్రజల పిర్యాదులు స్వీకరించనున్నారు.

# రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..యాసంగి రైతుబంధును వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం రైతు బంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి రవీందర్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఆకుల భద్రప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుండగా ఐదు పంటలకు వేయాల్సినటువంటి రైతుబంధు రెండు పంటలకు వేసి చేతులు దులుపుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కరోనా కష్ట కాలంలో కూడా రైతులకు రైతుబంధువేసి రైతులను ఆదుకున్న గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతుల పక్షపాతిగా ఉంటామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం రైతుబంధు రాక అరకొర కరెంటుతో రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నా ఇవేవీ పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు రిలీజ్ చేస్తూ రైతులకు రైతుబంధు వాపడం దుర్మార్గం రైతులను ఏడిపించిన ఏప్రభుత్వం అయినా పొడుగేళ్లదు ఎద్దెడిసిన యూసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు వెంటనే యాసంగి రైతుబంధును విడుదల చేసి రైతులకు నిరంతరాయమైనటువంటి కరెంటును ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లం కనకవ్వ ఐలయ్య బూడిద రమేష్ గౌడ్ బూరుగు మధుమోహన్ డబ్బేటా భాస్కర్ దమ్మకుపల్లి కర్ణాకర్ సున్నం సుదర్శన్.శ్రీలత మహిపాల్ శిల్పా నర్సింలు మాజీ సర్పంచులు బచ్చల మైపాల్ కిరణ్ కుమార్ చారి కనుక రాజ్ మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్ కొంతం రాజు నరసింహులు గౌడ్ రిప్పల స్వామి గొడుగు కిషన్ నాగరాజు చరణ్ టీఆర్ఎస్ గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కవ్వంపల్లికి కార్మికుల వినతి



బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని గుగ్గీళ్ల గ్రామంలో కార్మిక సంఘం భవనానికి నిధులివ్వాలని ఆదివారం ప్రజా భవన్ వద్ద పలువురు గ్రామ కార్మికులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రజేందశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధుల మంజూరీకి కృషి చేస్తానని హామీనిచ్చినట్టు యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొయిని ప్రశాంత్ తెలిపారు.కార్మిక సంఘం గ్రామ ప్రధాన కార్యదర్శి గుగ్గీళ్ల రాజేష్, మల్లయ్య,సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యత లు స్వీకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ రజనీ గౌడ్



## - మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని మరియు కౌన్సిలర్లు ఆదివారం రోజు వేద బ్రాహ్మణుల సమక్షంలో పదవి బాధ్యత స్వీకరించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సీటుపై ఆసీనులయ్యారు అనంతరం భామనులు వేదమంత్రాలు ఆశీర్వచనం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి రాథోడ్ రాధిక శ్రీనివాస్ చెలిమెల కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ రజిని రాఘవేంద్ర గౌడ్ సన్మానించారు. గీత స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, వెంకట్ గౌడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి చైర్మన్ ను సన్మానించారు.

# ఉద్యమకారిణి జలజకు కన్నీటి వీడ్కోలు

## – జలజ పాడమోసిన సారధి చైర్మన్ వెన్నెల





రామాయంపేట మేజర్ న్యూస్ .. ఉద్యమకారిణి, ప్రజా కళాకారుని జలజ మృతి బాధాకరమని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ జి వి వెన్నెల అన్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందిన ఉద్యమకారిణి జలజ. అంత్యక్రియలు నార్సింగ్ లోని వ్యవసాయ క్షేత్రంలో జరిగిన అంతిమ సంస్కారణాలకు హాజరైన వెన్నెల, కవులు కళాకారులు, విప్లవోద్యమ మాజీ ఉద్యమకారులు, ప్రజా సంఘాల నాయకులు పాడమోసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ కామ్రేడ్ జలజ జీవితం నిర్బంధాల సుడిగుండాల నుంచి ఉద్భవించిందని ఆ మెసేజ్ చేసిన త్యాగం తెలంగాణ సమాజానికి అవసరమన్నారు నేడు జలజ మృతి కవులకు కళాకారులకు తెలంగాణ సమాజానికి తీరనిలోటు అన్నారు.నార్సింగ్ మండల కేంద్రం లోని తన వ్యవసాయం క్షేత్రం లో అంతక్రియలు నిర్వహించారు. తెలంగాణ లోని ఉమ్మడి మెదక్ జిల్లా అలాగే సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న అనేకమంది కళాకారులు జలజ తో విప్లవద్యమంలో పనిచేసిన నాయకులు ఆమె జ్ఞాపకాలు తలుచుకుంటూ భూమి బుక్తి విభక్తి కోసం పోరాటం చేసిన అమరవీరుల ఆశయాలను తలుచుకుంటూ ఉపన్యాసాలు కొనసాగించారు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ జలజ మొండితనానికి పట్టుదలకు మారుపేరని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తాను రాసిన గేయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశామని గుర్తు చేశారు గుర్తు చేశారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తుందని చెప్పారు. జలజ చిన్నప్పట్నుండి ఉపాధ్యాయురాలుగా ఉద్యమకారునిగా రచయితగా కళాకారునిగా సమస్యల పట్ల మొండిగా పట్టుదలతో పనిచేస్తూ తన జీవితాన్ని ప్రజల కంచితం చేసిన వ్యక్తిగా నిలిచిపోయిందని కొనియాడారు. ఆటపాటలతో అంత్యక్రియలు పూర్తి చేశారు.ఈ ఈకార్యక్రమం లో పూర్వ ఉద్యమ మిత్రులు రామక్క, బూదక్క, సునీత, శారద,బోయ శ్రీనివాస్, పి, శంకర్, శ్రీహరి యాదవ్,నందు , దుబాసి సంజీవ్, బాలరాజు గౌడ్, బొమ్మల మైసయ్య, ఇ జెడ్పిటిసి రమణ, సాకలి వెంకన్న,సాంస్కృతిక సారధి కళాకారులు వేముల పుష్ప,పుష్పక్క, కరుణ, పద్మశ్రీ, కళాంజలి రాజేష్, ఎస్పాల్,బిట్ల ఎల్లం,చికోడునర్సింలు, ఆశరామారావు, వెంకన్న, శేఖర్, షేక్ బాబు, అభినయ శీ, కోదాడ శ్రీనివాస్, అర్జున్, స్వప్న, సంకాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు రామచంద్రం, తేజ, బంధుమిత్రులు సహచరులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట లయన్స్ క్లబ్‌కు అవార్డులు




రామాయంపేట మేజర్ న్యూస్ : సేవే పరమావధిగా రామాయంపేటలో మూడున్నర దశాబ్దాల క్రితం స్థాపించిన లయన్స్ క్లబ్ ఎప్పటికప్పుడు అవార్డులు అందుకుంటున్నది. దీనిలో భాగంగా శనివారం రాత్రి సికింద్రాబాద్లోని లయన్స్ భవన్ లో జరిగిన "ఎంపవర్ అవార్డుల ప్రధానోత్సవం "లో ఎక్సలెంట్ రక్తదాన శిబిరంల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణపై ఇంటర్నేషనల్ క్లబ్ డైరెక్టర్ బాబురావు వీటిని ప్రధానం చేశారు. ఉచిత మధుమేహ వ్యాధి నిర్మూలన కృషి, ఉత్తమ పత్రికా సంబంధాలకు గాను ఐదు ఉత్తమ అవార్డులను రామాయంపేట క్లబ్ కార్యదర్శి లయన్ పోడేండ్ల లక్ష్మణ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి రాజశేఖర్ రెడ్డి లకు ఈ బహుమతులు ప్రధానం చేశారు.బాబురావు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ రామాయంపేట పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్న లను పొందడం జరుగుతుందని అలాగే సభ్యులందరూ కూడా సేవా తత్పరత గుణం తో ఆర్తులకు సేవలందించడం జరుగుతుందని కొనియాడారు. లయన్ ఏ.అమర్నాథ్ రావు, లయన్ ఎం. విజయలక్ష్మి లయన్ డి.నరసింహారాజు లతోపాటు ఫాస్ట్ గవర్నర్లు సి.హెచ్ ప్రకాశరావు ఎస్.ఎస్ శ్యామ్ కుమార్, జి.ఆర్ సూర్య రాజ్, ఓబుల్ రెడ్డి, లతోపాటు జిల్లాలోని పలువురు లయన్స్ నాయకులు పాల్గొని రామాయంపేట సేవలను అభినందించారు.



# పోస్టల్ ఉద్యోగుల హక్కులు సంక్షేమంపై ఉద్యోగుల ధర్నా!

## పీజేసీఏ ఆధ్వర్యంలో ధర్నాలో పాల్గొన్న పోస్టల్ ఉద్యోగులు




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃఅన్ని పోస్టల్ యూనియన్లు ,పోస్టల్ ఉద్యోగులు కలసి పోస్టల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్‌యాక్షన్–పీజేసీఏ ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో తమ డిమాండ్ల సాధన కై ధర్నా నిర్వహించారు. పోస్టల్‌వ్యవస్థను రద్దు చేయాలనే ఉద్దేశ్యంతోనే కొత్త విధివిధానాలతో అన్ని కేటగిరీల్లోని పోస్టల్ ఉద్యోగులను సంస్థ వేధింపులకు గురిచేయడం, అశాస్త్రీయమైన టార్గెట్స్ పెట్టడం జరుగుతుందని పోస్టల్ ఉద్యోగులు, నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. సుమారు వెయ్యిమందికి పైగా ఉద్యోగులు ధర్నాలో పాల్గొనడం విశేసం.ఎం.క్రిష్ణ, ఎం.మధుసూదన్‌రావు,ఎస్‌కే లాల్‌మియా,వివిధ ఉద్యోగసంఘాల నేతలు పోస్టల్ ఉద్యోగుల డిమాండ్లకు సంఘీభావం తెలిపారు. ఉద్యమం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఐక్యంగా పోస్టల్ ఉద్యోగులు ఉద్యమించాలని నేతలు పిలుపునిచ్చారు. కంబైన్ డ్యూటీ వెంటనే రద్దు చేయాలని,సెలవు ,ఖాజీ పోస్టులకు కంటింజెంట్‌లను తక్షణమే నియమించాలని పీజేసీఏ డిమాండ్ చేసింది.ఇప్పటివరకు ప్రారంభించిన డెలివరీ సెంటర్లకు ఈ–బైక్‌లను వెంటనే ఇవ్వాలని ఉద్యోగులు కోరారు. డెలివరీ సెంటర్లలోడైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం అన్ని వసతులు కల్పించి ఈబైకులు ఇచ్చిన తరువాతనే కొత్తవి ప్రారంభించాలని డిమాండ్‌చేసారు.డైరెక్టరేట్ ఆదేశాల ప్రకారం పని భారాన్ని తగ్గించాలని కోరారు. అన్యాయమైన పని ఒత్తిడి,అసాధ్యమైన టార్గెట్లను నిలిపివేయాలని ఉద్యోగులు డిమాండ్ చేసారు. పోస్టుమెన్, ఎంటీఎస్ సిబ్బందిపై వేధింపులు , అనవసర ఒత్తిడిని ఆపాలని కోరారు ఇప్పటివరకు పనిచేసిన కంటిజెన్స్‌కు వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు.సురక్షితమైన పనివాతావరణం, అవసరమైన పరికరాలు (రైన్‌కోట్/బ్యాగ్/షూస్),డెలివరికి అవసరమైన టూల్స్ ఇవ్వాలని కోరారు. పోస్టమెన్ ఎంటీఎస్ సిబ్బందికి సంబంధించిన సమస్యలపై స్పష్టమైన విధాన నిర్ణయాలు తీసుకోవాలని ఉద్యోగులు కోరారు.పెండింగ్ బిల్స్,డ్యూస్‌ను వెంటనే చెల్లించాలని , పోస్టల్‌వ్యవస్థను రక్షించాలని, ఉద్యోగుల హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు అశోక్,సీహెచ్ వెంకటయ్య, వై.ప్రసాద్,శ్రీకాంత్, శ్రవణ్, ఎంఎస్ బేగ్, బండిజయరాజు,వెంకటేశ్వరరావు, కిషన్‌లు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గ పెరిక కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

## పెరిక సంఘం మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షునిగా దిద్దిరాజు నియామకం





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పెరిక పురగిరి క్షత్రియ కులస్తులు అన్ని రంగాలలో రాణిం చాలని పెరిక పురగిరి క్షత్రియ కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ అన్నారు. శనివారం రాత్రి న్యూ మిర్జాలగూడ లోని దిడ్డి రాజు నివాసంలో గ్రేటర్ హైదరా బాద్ అధ్య క్షుడు డాక్టర్ బొలిశెట్టి సతీష్ వర్మ అధ్యర్యంలో పెరిక సంఘం మల్కాజిగిరి నియోజక వర్గం సర్వసభ్య సమావేశం జరి గింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, విశిష్ట అతిథులుగా గ్రేటర్ హైదరా బాద్ ప్రధాన కార్యదర్శి రాందేని నారాయణ, ఆర్థిక కార్యదర్శి గోపతి రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిట్టు మల్లికార్జునరావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటే శ్వర్లు (ఆర్ వీ), రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు దాసరి జయప్రకాష్, రాష్ట్ర యువ జన విభా గం చీఫ్ అడ్వైజర్ మాడిశెట్టి శ్రీధర్, రంగారెడ్డి జిల్లా ప్రచార కార్యదర్శి మేకల మహేష్ తది తరులు హాజరైనారు. ఈ సమా వేశంలో మల్కాజిగిరి నియోజకవర్గం పెరిక సంఘం నూతన అధ్యక్షులుగా దిడ్డి రాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా గోల్ల రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు గా మంచాల సురేష్, ప్రధాన కార్యదర్శి మైదం శెట్టి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి తోట రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సింగతి శశికు మార్ ను నియమించారు. అనంతరం వారిని రాష్ట్ర కమిటీ నాయకులు, నియోజకవర్గ సంఘ నేతలు పూలమాలలు, శాలువాలతో ఘనం గా సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నేతలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు

# సినిమా పాట తక్కువేమీ కాదు! ః సినీకవి మౌనశ్రీమల్లిక్

## ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే పాటలు రావాలి–ప్రజాకళాకారులు

## ప్రేక్షకుల్లో కూర్చొని ప్రజాగాయకుల పాటలకు 'ఈలవేసి' సందడి చేసిన ఎమ్మెల్సీ గోరటి వెంకన్న!!




ముషీరాబాద్,మేజర్ న్యూస్ ఃఆధునిక తెలుగు సాహితీవేత్తలకు తీసిపోనివిధంగా అంతే ప్రతిభతో తెలుగు సినిమాపాటల రచయితలు సాహిత్యాన్ని రాస్తున్నారని సినిమాపాటల రచయితలను గౌరవించాలని,తేలిక చేయవద్దని అత్యంత ప్రతిభాసామర్థ్యాలు ఉంటేనే సినిమా గీత రచయితలుగా రాణిస్తారని ప్రముఖ సినీగేయ రచయిత మౌనశ్రీమల్లిక్ అన్నారు. సినిమా కవులుకూడా సామాజిక స్పృహతో కూడిన ప్రగతిశీల కవిత్వాన్ని సృజిస్తారన్నారు.దోమలగూడ ఏవీ కాలేజీ కవి తంగిరాల చక్రవర్తి ప్రాంగణంలో తెలంగాణసాహితీ సంస్థ దశాబ్ది వేడుకల్లో పాటల ప్రస్థానంపై ఆయన చర్చా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజానాట్యమండలి 'పాటల ఫిరంగి' పల్లెనర్సింహ్ మాట్లాడుతూ గోరటివెంకన్న, నంధినిసిధారెడ్డి, గద్దర్‌ఇతర ప్రజాకవులు రాసిన పాటలను పాడి వారు చూపిన బాటలో తాము శిక్షణ పొంది ప్రజాకళాకారులుగా ఎదిగామన్నారు. ప్రజాఉద్యమాలపాటలు, ఎర్రజెండా పోరాట యోధుల త్యాగాల గీతాలు పాడినప్పుడు వచ్చిన ఆనందం మరేపాటకు రాదని అన్నారు.సాహిత్యాన్ని అందించిన రచయితలకు ఆయన కృత జ్ఞతలు తెలిపారు. రచయిత, గాయకుడు కల్సినపుడే మంచి పాటలు వస్తాయన్నారు.ఎమ్మెల్సీ గోరటి వెంకన్న వెంటనే స్పందిస్తూ తన పాటలు పల్లె నర్సింహ్ గొంతులో బాగా వొదుగుతాయని ఆయన పాడటం వల్లే తమ పాటలకు పాపులారిటీ వచ్చిందని అభినందించారు. పల్లె నర్సింహ్ గోరటి పాటలను, విప్లవగీతాలను ఆలపించి సభను ఉర్రూతలూగించారు.ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుడు అనేదానికన్నా కామ్రేడ్ అనిపించుకోవడంలోనే తనకు ఆనందం ఉందని పల్లెనర్సింహ్ పేర్కొన్నారు. ఈ పదేళ్ళలో పాట తన కేంద్రక స్థానం నుండి తప్పుకుందని కేవలం యూట్యూబ్‌లకే డీజేలకు,వినోదానికి పరిమతమైందని ఆవేదన చెందారు.డాక్టర్ అనిత (మహాత్మాగాంధీ యూనివర్సిటీ) మాట్లాడుతూ తాను డిగ్రీ చదివే సమయంలో అరుణోదయ విమలక్కతో కల్సి 'మిత్ర' పాటలను పాడుతూ తెలంగాణ ఉద్యమంలో మమేకమవడం జరిగిందన్నారు. పాటకు, తెలంగాణ కు విడదీయలేని బంధం ఉందని, యూనివర్సిటీ స్థాయిలో పాటను పాఠ్యాంశంగా పెట్టాలనే తన కృషి అమలుకు వచ్చిందన్నారు. పదేళ్ళల్లో ప్రజలచైతన్యానికి అవసరమైన పాటలను మనం అందించామా?లేదా ?అనేది ప్రతి పాటల రచయిత ఆలోచించి తమ బాధ్యతగా మంచి సాహిత్యాన్ని , పాటలను ప్రజలకు ఇవ్వాలని కోరారు.బండి సత్తన్న మాట్లాడుతూ ప్రజాకవులను గుర్తించి ప్రోత్సహిస్తే మంచి పటలను వస్తాయన్నారు.సాంబరాజు యాదగిరి మాట్లాడుతూ పలు పాటలను పాడారు.ఎమ్మెల్సీ గోరటి వెంకన్న విజిలేస్తూ స్పందించడం విశేషం. మతవిద్వేషాలు మాని ప్రజలు సామరస్యంతో ఉండాలని యాదగిరి కోరారు. తెలంగాణఉద్యమంలో పాటలు రాసిన ,పాడిన కవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేసే ప్రభుత్వ సాంస్కృతిక సారథి కవులుగా మారిపోయారని, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపే పాటలు, సామాజిక రుగ్మతలపై ప్రజల్ని చైతన్యం చేసే పాటలు రావాలని ప్రజాకళాకారులు అభిప్రాయపడ్డారు. ప్రజలతో ఉన్నవాళ్ళే ప్రజాకళాకారులని వారు అన్నారు. కోట్ల వెంకట లక్ష్మమ్మ, పాల్గొన్నారు. సీనియర్‌సాహితీవేత్తలు నందిని సిధారెడ్డి, నాళేశ్వరం శంకరం, నరహరి ,కటుకోర్ఖ్వుల ఆనందాచారి, యాకూడ్ , అనంతోజు మోహనకృష్ణ, సలీమా, ఉరిమళ్ళ సునంద, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి , నల్గొండ, ఖమ్మం , తెలంగాణ జిల్లాల నుండి సాహితీకారులు ు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ అమృత్‌లో భాగంగా అంబర్ చెరువు శుభ్రత కార్యక్రమం




హైదర్‌నగర్, మేజర్ న్యూస్, హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబర్ చెరువు కట్టపై సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యంలో 'ప్రాజెక్ట్ అమృత్' కార్యక్రమం నిర్వహించారు. "స్వచ్ఛమైన జలం -- స్వచ్ఛమైన మనస్సు" అనే నినాదంతో, పూజ్య సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ దివ్య ఆదేశాల మేరకు నాల్గవ దశగా చేపట్టిన ఈ కార్యక్రమంలో చెరువు పరిసరాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదర్‌నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అల్విన్ కాలనీ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై, సంత్ నిరంకారి చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జల వనరుల సంరక్షణ సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, సరస్సులు, చెరువులు, బావులు వంటి సహజ జల వనరులను కాపాడేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నిరంజన్ గౌడ్, గోపాల్, షౌకత్ అలీ మున్నా, లింగం, సత్తయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సంత్ గాడ్గే బాబా సంఘసంస్కర్త

- సామాజిక సంస్కరణ పితామహుడు
- సామాజిక సేవా తత్పరులు
- అణగారిన వర్గాల కోసం నిరంతర కృషి
- అసమానతలను రూపుమాపడానికి ఎంతో కృషి చేశారు
- ఆయన జీవితం సామాజిక సేవకు అంకితం
- మన ఆలోచన సాధన సమితి "మాస్" వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్: స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా 150 వ జయంతి సందర్భంగా మన ఆలోచన సాధన సమితి మాస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెదవుర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు ఖడ్గం నర్సింగ్ రావు ముఖ్యఅతిథిగా హాజరై బాబా చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వ్యవస్థాపక అధ్యక్షులుకటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ భారతదేశ సామాజిక సంస్కరణ చరిత్రలో ఆజరామమైన వేరే సంతు గాడ్గే బాబా అని పేర్కొన్నారు. ఆయన జీవితం మొత్తం సామాజిక సేవకే అంకితమైందని తెలిపారు. సమాజంలో ఉన్న అజ్ఞానం ఆ స్వచ్ఛత అసమానులను తొలగించేందుకు నిరంతరం కృషి చేశారని అన్నారు. పెద్దవూర బ్రహ్మయ్య మాట్లాడుతూ శుభ్రత స్వేచ్ఛ విద్యతోనే ఏదైనా సాధించవచ్చు అని చెప్పిన మహానుభావుడు గాడ్గే బాబా బాబాగారు గ్రామాలకు వెళ్లేటప్పుడు అక్కడ ఉండే వీధులను దేవాలయ ప్రాణంగాలను శుభ్రం చేస్తూ గానాలతో అందరికీ వివరించడం జరిగేది దళితులు పేదలు అనగారిన వర్గాల అభ్యున్నతకు కృషి చేసిన మహానుభావుడు బాబా 150 పైగా విద్యా సంస్థలు ధర్మశాలలు అనాధాశ్రమం గోశాలలు మహిళల కోసం మహిళా భవనాలు విద్యార్థి వసతులు మొదలగు నిర్మాణాలు నిర్మించినట్లు తెలిపారు. గాడ్గే బాబాని అంబేద్కర్ గురువుగా భావించేవారన్నారు. ఆయన స్ఫూర్తితోనే యువత ముందు కావాలని పెద్దవూర బ్రహ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నరసింహ గౌడ్, పూస నరసింహ, కోలా భాస్కర్, ఆవుల వెంకట యాదవ్, నేరెళ్ల దేవేందర్, కోరంగి దుర్గారాణి, బచ్చరబోయిన శ్రీనివాస్, యాదవ్, చుక్కల సత్యనారాయణ, పోల్కం లక్ష్మీనారాయణ ముదిరాజ్, సామ పృథ్వీరాజ్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, మారోజు రాజు, గోద లింగస్వామి గౌడ్, భగవాన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

- తెలంగాణ పునర్నిర్మాణం కోసం పని పనిచేస్తాం
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి
- ఆత్మగౌరవం, ఉద్యమకారుల ఆశలు నెరవేర్చారు
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని అజెండాగా మార్చింది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం. ఉద్యమ కారులారా నేడు అనేక మంది వివిధ పేర్లతో ఉద్యమ కారుల గురించి మాట్లాడుతున్నారు.కానీ వీళ్ళంతా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని చేర్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినంక వివిధ సంఘాల పేర్లతో మాట్లాడుతున్న వాళ్ళు. కొంత మంది వ్యక్తులుగా 2023 ఎన్నికల్లో మాట్లాడి ఉండి ఉండచ్చు.కానీ మాజీ ముఖ్య మంత్రి గా ఉన్నప్పుడే 9 సంవత్స రాలు క్రితం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ను ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నినదించిన ఏకైక మొట్ట మొదటి సంఘం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్. గత ప్రభుత్వ హాయంలోనే ప్రభుత్వం లోనే ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం ఉద్యమం చేసిన సంఘం. ఎన్నో రూపాల్లో ఎన్నో కార్యక్రమాలు చేస్తూ 33 జిల్లాల తెలంగాణ ఉద్యమ కారుల ను ఐక్యం చేసిన సంగతి ప్రతి ఉద్యమ కారునికి తెలుసు. రేవంత్ రెడ్డి ఎంపీ గా ఎన్నికైన సమయం లోనే ఆయనతో ఉద్యమ కారుల అంశాన్ని చర్చించటం జరిగింది. టిపిసిసి అద్యక్షుడు అయిన తర్వాత అనేక సార్లు కలిసి చర్చించటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబుతో చర్చించి మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని చేయించటం జరిగింది.33 జిల్లాలు 7.8 సార్లు తిరిగి చైతన్య యాత్రలు సదస్సు పాద యాత్రలు చేసి ఉద్యమ కారుల అంశాన్ని అజెండాగా మార్చిన ఘనత తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కే చెందుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఉద్యమకారుల మద్దతు కూడగట్టటము జరిగింది.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినంక కూడా ఇచ్చిన హామీలను అమలు చేయాలని 33 జిల్లాలు తిరుగుతూ అనేక కార్యక్రమాలు చేయటం జరిగింది. హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వేలాది మంది తో సదస్సు నిర్వహించి హామీల అమలు కోసం వత్తిడి తేవాలని పొన్నంని కోరటం జరిగింది. వేలాది మంది తో ఉద్యమ కారుల ప్లీనరీ నీ నిర్వహించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమంత రావు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆహ్వానించి ఉద్యమ కారుల హామీల అమలు కోసం వత్తిడి తేవాలని కోరటం జరిగింది. గత 2 సంవత్సరాల గా ప్రభుత్వం పై వత్తిడి తేవాలని రేవంత్ రెడ్డి కి లేఖలు రాహుల్ గాంధీ కి లేఖలు వేలాది మంది తో పంపించటం జరిగింది.నేడు తెలంగాణ ప్రభుత్వం ఉద్యమ కారుల కి ఇచ్చిన హామీల అమలు కోసం ఒక కమిటీ ను ఏర్పాటు చేస్తుంది. అంటే దానికి తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు నాయకురాలు కృషి ఎంతో ఉంది.అందరూ మరచి పోయిన తెలంగాణ ఉద్యమ కారుల అంశాన్ని అజెండా గా మార్చినము కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టించినం నేడు హామీల అమలు ను ప్రారంభించుకోబోతున్నాము ఇది 100 కి 100 శాతం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉద్యమం ఫలితమే.ఒక అంశాన్ని అజెండా గా మార్చటం మేనిఫెస్టో లో పెట్టించటం సులభంగా అయ్యేది కాదు. ఒక ఉద్యమం ఉంటేనే అవుతుంది.మరచి పోయిన ఉద్యమ కారుల అంశాన్ని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టటానికి ప్రధాన కారణం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉద్యమ ఫలితమే.నేడు అమలును ప్రారంభించటం కూడా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉద్యమ ఫలితమే.అంశాన్ని అజెండా గా మార్చిన తర్వాత అనేక మంది మాట్లాడ వచ్చు .మాట్లాడినందుకు స్వాగతం పలుకుదాము.కానీ ఎవరు మాట్లాడని సమయంలో నోరు విప్పని సమయం లో మరచి పోయిన సమయంలో తెలంగాణ ఉద్యమ కారుల కోసం గొంతు ఎత్తింది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ అనేది ఎవరు కాదన లేని వాస్తవం.పెద్ద పెద్ద నాయకులే ఉద్యమ కారుల ను మరచి పోయిన సమయంలో గొంతు ఎత్తింది తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్.నేడు అనేక మంది మా వల్లనే ఉద్యమ కారుల హామీల అమలు గొప్పగా చెప్పు కోవచ్చు కానీ 9 సంవత్స రాలు గా ఎవరు తెలంగాణ ఉద్యమ కారుల కోసం ఉద్యమాలు చేస్తున్నారో ప్రతి తెలంగాణ ఉద్యమ కారుల కి తెలుసు.కష్టపడకుండా గుర్తింపు రాదు. ఈ సందర్భంగా ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకట స్వామి లకు ధన్యవాదాలు తెలిపారు. ధన్య వాదాలు తెలియ చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ తెలంగాణ పునర్ నిర్మాణం మా లక్ష్యం.

# వివాహ వేడుక



ముషీరాబాద్,మేజర్న్యూస్ : ఫోటో జర్నలిస్టు గడసంతల శ్రీనివాస్,సుమతి దంపతుల కుమార్తె వైజయంతి–చంద్రశేఖర్‌ల వివాహవేడుక ఉప్పల్ నారపల్లిలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్‌పర్సన్ కే.ప్రసన్నారామ్మూర్తిముదిరాజ్, బీఆర్ఎస్‌నేత రోహిత్‌లు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఆందోళన కలిగిస్తున్న లవ్ జిహాద్ ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : లవ్ జిహాద్ కు యువత బలి కావద్దని, దేశంలో ప్రస్తుతం మోసపూరిత వివాహాలు, బలవంతపు మతమార్పిడులు ఆందోళన కలిగిస్తున్నాయని బిజెపి సెంట్రల్ జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ పేర్కొన్నారు. యువతను రక్షించేందుకు వివాహ నమోదు ప్రక్రియను మరింత పారదర్శకం చేయడానికి కొన్ని రాష్ట్రాలు కఠిన నిబంధనలు తీసుకొస్తున్నాయని అన్నారు. వీటినే తెలంగాణ రాష్ట్రంలో కూడా పాటించేలా చూడాలని కోరారు. వివాహ నమోదు ప్రక్రియలో పారదర్శకత, తల్లిదండ్రులకు సమాచారం ఉండే విధానం ఉండాలన్నారు. మోసం, బలవంతం నకిలీ గుర్తింపులను అరికట్టే చట్టాలు, యువత భద్రతకు స్పష్టమైన రక్షణలు కల్పించడం వంటివి పాటించాలని సూచించారు. యువత వ్యక్తిగత స్వేచ్ఛకు వ్యతిరేకం కాదని.. మోసం జరిగితే, బలవంతం జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై తెలంగాణ ప్రభుత్వం కూడా స్పష్టమైన విధానములో వ్యవహరించాలని మీడియాతో మాట్లాడుతూ కోరారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

## మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు.ఆదివారం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ లో ఎస్ కె ఎం డెవలపర్స్, అగస్త్య హోమ్స్, సంస్కార ప్రాజెక్ట్స్, ఆర్ కె చారిటబుల్ వారి ఆధ్వర్యంలో, మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య సేవలు అందించడం చాలా అభినందనీయమని తెలిపారు. మారుతున్న జీవనశైలి, పర్యావరణం పరిస్థితుల కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్న నేపథ్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచిస్తూ, ప్రతిరోజూ కనీసం 40 నిమిషాలు వ్యాయామం, యోగా, ధ్యానం లేదా నడక చేయాలని, తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు, తృణధాన్యాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. అలాగే ఆల్కహాల్, పొగాకు ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనారోగ్యంగా ఉన్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వారి సూచనలు పాటించాలని తెలిపారు. సమయపాలన పాటిస్తూ ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు మోహన్ ముదిరాజ్, వైద్య శిబిరం నిర్వాహకులు కరీముల్లా, ప్రశాంత్ రెడ్డి, వెంకట రమణ, రామకృష్ణ, వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: కూకట్‌పల్లి నియోజకవర్గం, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్, కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరం కాంతారావు జన్మదిన వేడుకలు బాలాజీ నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. బిజెపి బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు గండు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, "11 సంవత్సరాల మోడీ సుపరిపాలన" జిల్లా జాయింట్ కన్వీనర్ నర్వ పవన్ పర్యవేక్షణలో మేడ్చల్--మల్కాజ్గిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్ కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్టాండ్ వద్ద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంతారావుకు శుభాకాంక్షలు తెలుపుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, అసెంబ్లీ, డివిజన్ స్థాయి బిజెపి, బిజెవైయం నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, హిందూ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిన్నారం శ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం క్షేత్రం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన..

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయంలో ఆదివారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించేలా నూతన ఆలయాలు నిర్మించడం హర్షించదగ్గ విషయం అన్నారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 200లపైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు.. జీవనజ్యోతి జ్యోతిర్లింగం దేవాలయానికి గతంలోనే 16 లక్షల రూపాయల విరాళం అందించడం జరిగిందని.. భవిష్యత్తులోనూ సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివ భక్తుల విజ్ఞప్తి మేరకు ఆలయం పరిధిలో సన్నిధానం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు. నాయకులు, గ్రామ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకూల చంద్ర బోధనలు ఆచరణీయం

## పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకుల్ చంద్ర బోధనలు ఆచరణీయమని.. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్ పరిధిలోని బతుకమ్మ ఘాట్ లో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ ఠాకూర్ అనుకుల్ చంద్ర 138వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18వ శతాబ్దంలో సత్సంగ్ ఆశ్రమాన్ని నెలకొల్పి ప్రజలకు ప్రత్యేక దైవారాధన, సేవా, క్రమశిక్షణ అంశాలపై బోధనలు చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా తన ఆశ్రమాలను నెలకొల్పి ప్రజలలో ఆధ్యాత్మిక భావాలను పెంపొందించారని తెలిపారు. నేటితరం యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సిఐ ఎం. రవీందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.








# గాలి పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని కిష్టాయపల్లి లో గల గాలి పోచమ్మ దేవాలయంలో ఆదివారం నిర్వహించిన 16వ దేవాలయ వార్షికోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని..ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ గద్దె సుష్మా గణేష్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్రకాష్ చారి, బాశెట్టి రాజు, సురేందర్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

